

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఆర్ శ్రీనివాస్‌రెడ్డి

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

లింగాలఘనపురం, నవంబర్ 3 : లింగాలఘనపురం విండో ఆధ్వర్యంలో లింగాలఘనపురం, కుందారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కో ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఏ శ్రీనివాస్‌గౌడ్, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ మండల ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్‌గా కర్ణాకర్‌రావు

జఫర్‌గఢ్, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ మండల ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్‌గా జఫర్‌గఢ్ పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావును నియమించినట్లు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఒబులాపూర్‌కు చెందిన కర్ణాకర్‌రావు సీనియర్ రాజకీయ నాయకుడని, పీఏసీఎస్ చైర్మన్, పీఏసీఎస్ ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రస్తుతం కొనసాగుతున్నాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కర్ణాకర్‌రావు మాట్లాడుతూ శ్రీహరి తనను మండల ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలోని జఫర్‌గఢ్ మండలం నుంచి భారీ మెజార్టీని కడియం శ్రీహరికి అందించి సీఎం కేసీఆర్ కేసీఆర్‌కు కానుకగా అందిస్తామని కర్ణాకర్‌రావు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీఆర్‌ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## నియోజకవర్గంలో మొదటి రోజు ఒక నామినేషన్ దాఖలు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 3 : నియోజకవర్గంలోని హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, తాటికాయల గ్రామానికి చెందిన బొల్లెపాక రాజేశ్, తండ్రి యాదగిరి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. స్వయం ఉపాధితో పాటు, పాత్రికేయుడిగా పని చేస్తున్న రాజేశ్ దళిత బంధు మొదటి విడుతలో లబ్ధి పొంది ఉన్నాడు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదటి రోజున నియోజకవర్గం నుంచి ఒక నామినేషన్ దాఖలైంది.



పోలీసులు స్టేషన్‌కు తరలించిన ఆ పార్టీ నాయకులు

# బీజేపీ కార్యాలయానికి తాళం..

- సొంత పార్టీ నాయకులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన అభ్యర్థి జీవీఆర్
- ప్రచార సామగ్రి లేకుండా ఎలా ప్రచారం చేయాలంటూ అసహనం వ్యక్తం చేసిన నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 3: బీజేపీ అభ్యర్థిని ప్రకటించి 15 రోజులు అవుతున్నా నాయకులను కలువకపోవడంతో వారు అసహనం వ్యక్తం చేస్తూ పార్టీ కార్యాలయానికి నాయకులు తాళం వేశారు. దీం తో అభ్యర్థి గుండె విజయరామారావు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగింది. గురువారం మండల బీజేపీ అధ్యక్షుడు గట్టు కృష్ణ, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ ఇన్‌చార్జులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జులు ఎన్నికల ప్రచారంపై సమావేశం ఏర్పాటు చేసుకుని అభ్యర్థి గుండె విజయరామారావును ఆహ్వానించారు. పార్టీ కార్యాలయానికి వస్తానని సమాధానం చెప్పిన జీవీఆర్ రాకపోవడంతో విసుగు చెందిన నాయకులు పార్టీ కార్యాలయానికి తాళం వేశారు. ఈ విషయాన్ని జీవీఆర్‌కు ఫోన్ ద్వారా ఒకరు సమాచారం అందించగా, సీఐకి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఎన్నికల కోడ్ ఉందని, ఎలాంటి గొడవలు చేయవద్దంటూ వారిని ఎస్సై నాగరాజు తన సిబ్బందితో వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సుమారు రెండు గంటల పాటు పోలీస్‌స్టేషన్‌లో ఉంచుకున్న బీజేపీ నాయకులను సొంత పూచీకత్తుపై పంపించారు. పార్టీ కార్యాలయంలో ఫర్నిచర్‌ను కార్యకర్తలు ధ్వంసం చేయకుండా ఉండాలనే ఉద్దేశంతో తాళం వేశామన్నారు. ఇవేవీ తెలుసుకోకుండానే సొంత పార్టీకి చెందిన తమపై పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. కొలనుపాక శరత్‌కుమార్, కుమ్మం రాజు, గోనేల శ్రీనివాస్, కుమ్మం సతీశ్ ఉన్నారు.

# కుట్రలు కుతంత్రాల కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి
- శ్రమించి ప్రజల్లో చైతన్యం తేవాలి
- విపక్షాల యత్నాలను తిప్పికొట్టాలి
- ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



లింగాలఘనపురం : కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న కడియం శ్రీహరి

లింగాలఘనపురం, నవంబర్ 3 : కాంగ్రెస్ పన్నే కుట్రలను, కుతంత్రాలను ప్రజలు గమనించి ఎన్నికల సమరంలో తగిన బుద్ధి చెప్పాలని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఓటర్లకు పిలుపు నిచ్చారు. మండలంలోని నాగారానికి చెందిన కాంగ్రెస్ అధికార ప్రతినిధి, ప్రచార కార్యదర్శి కౌడ ఆంజనేయులు ఆ పార్టీకి రాజీనామా చేసి, హనుమకొండలోని కడియం నివాసంలో తన 69 మంది అనుచరులతో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కుండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 60 ఏళ్లుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ఈ ఎన్నికలో 6 గ్యారంటీల హామీలంటూ ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నిస్తుందన్నారు. తెలంగాణ ఓటర్లు ఎంతో చైతన్యవంతమైన వారన్నారు. అన్నీ గమనిస్తున్న వారు ఆ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టనున్నారన్నారు. ఈ ఎన్నికల తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ కనుమరుగవడం ఖాయమన్నారు. ఉచిత కరెంట్ 24 గంటలు కావాలన్నా.. రైతు బంధు, రుణమాఫీల పథకాలు మళ్లీ కావాలన్నా కేసీఆరే మూడో సారి సీఎంగా రావాలని రైతులు కోరుకుంటున్నారన్నారు. ఈ నెల రోజులూ బీఆర్‌ఎస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల సంఘాలకు, యువజన సంఘాలకు, ఓటర్లకు వల వేసే ప్రయత్నాలను విపక్షాలు చేస్తాయన్నారు. కార్యకర్తలు కంటిపై కునుకు లేకుండా వాటన్నిటినీ గమనించి ఆ ప్రయత్నాలను తిప్పి కొట్టాలన్నారు. బీఆర్‌ఎస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఇంటికీ ప్రతి రోజూ వెళ్లి ప్రతి ఓటరును కలిసి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ–అభివృద్ధి పథకాలపై అవగాహన కలిగించాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో చేపట్టనున్న అంశాలపై, పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. ఏ పరిస్థితుల్లోనూ ఏ ఒక్క ఓటు పక్కకు వెళ్లకుండా.. బీఆర్‌ఎస్‌కే పడేలా చైతన్య పరిచే బాధ్యత బీఆర్‌ఎస్ కుటుంబ సభ్యులైన పార్టీ శ్రేణులు, కార్యకర్తల భుజస్కందాలపై ఉందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంలో భారీ మెజార్టీ తీసుకు వచ్చే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు దుంబాల భాస్కర్‌రెడ్డి, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, గౌరిగె మదారు, గౌరిగె అనిల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, కాంగ్రెస్ మండల అధికారప్రతినిధి కౌడ ఆంజనేయులు, రాజు, మహేశ్, శ్రీహరి, మధు, భాస్కర్, రమేశ్, ప్రవీణ్ తదితరులకు కడియం శ్రీహరి పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.



రఘునాథపల్లి : కడియం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన పద్మశాలీలు

### అభివృద్ధి సంక్షేమం చూసి బీఆర్‌ఎస్‌లో చేరికలు

రఘునాథపల్లి: బీఆర్‌ఎస్ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను చూపి వివిధ పార్టీలు, సంఘాల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కంచనపల్లి సర్పంచ్ గవ్వాని విజయ–నాగేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు గుండె జోసఫ్, క్లస్టర్ ఇన్‌చార్జి నానాజీ, దైదా ప్రభాకర్ ఆధ్వర్యంలో జనగామ బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం పద్మశాలీ నాయకులు సుమారు 40 మందిపై చిలుకు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు కడియం శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని కడియం హామీ ఇచ్చారు. బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో అమృతం చంద్రయ్య, శ్రీపతి కుమారస్వామి, పెనగొండ ఆంజనేయు లు, కే సుధాకర్, దేవసాని గట్టయ్య, అమృతం,అశోక్, సతీశ్, శోభన్‌బాబు తదితరులు ఉన్నారు.

# కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి

**ఇంటింటా ప్రచారం చేసిన జిల్లా పరిషత్ చైర్మన్, పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి**

చిల్పూరు, నవబంర్ 3 : మండలంలోని చిన్నపెండ్యాల, పల్లగుట్ట, కృష్ణాజీగూడెం, ఫతేపూర్, చిల్పూరు, గార్లగడ్డ తండా, నష్కల్, వంగాలపల్లి, మల్కాపూర్, గ్రామాల్లో శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్, పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ పీ శ్రీధర్‌రావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి గడప గడపకూ బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలుపుతూ ప్రచారం చేశారు. మ్యానిఫెస్టోను ప్రజలు తెలియజేస్తూ నియోజకవర్గంలోని గడప గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించి కాంగ్రెస్, బీజేపీ ఎత్తులను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికే సాధమవుతుందని, అందుకే కారు గుర్తుకే ఓటు వేసి కడియంను లక్ష మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలన్నారు.



వేలేరు: శివాలయంలో పూజలు చేస్తున్న ప్రమోద్‌రెడ్డి

గ్రామ అధ్యక్షుడు ఇల్లందుల హరిబాబు, ఎండీ యాకూబ్ గ్రామ సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, ఎంపీటీసీలు మారుపల్లి లలితాదేవీశ్యామ్‌కుమార్, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, మల్లయ్య, రమేశ్, రవి, గంగారపు రాజు, వెంకటాస్వామి, మహిపాల్, శ్రీను, ఆసాద్, అశోక్, డైవర్ కొమురయ్య, లక్ష్మి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



చిల్పూరు : రాజవరంలో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి, నాయకులు

### పీచర శివాలయంలో మండల నాయకుడు ప్రమోద్‌రెడ్డి పూజలు

వేలేరు: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని బీఆర్‌ఎస్ మండల నాయకుడు ప్రమోద్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండల పీచర గ్రామంలోని శివాలయంలో పాలాభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఆనంతరం మాట్లాడుతూ కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలవాలని, అలాగే రాష్ట్రంలో మూడోసారి కూడా బీఆర్‌ఎస్ ప్రభుత్వమే ఏర్పాటై, సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయాలని ఆకాంక్షించారు.

### ఊపందుకున్న బీఆర్‌ఎస్ ప్రచారం..

లింగాలఘనపురం: మండలంలో గ్రామ గ్రామాన బీఆర్‌ఎస్ శ్రేణులు శుక్రవారం ప్రచారంలో జోరును పెంచారు. ప్రతి గ్రామంలో ఆయా గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, అభిమానులు గడపగడపకూ వెళ్తున్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరిస్తున్నారు. లింగాలఘనపురంలో బైక్‌ర్యాలీ చేపట్టారు. కుందారంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు వంగ నాగరాజు, కొత్తపెల్లి నర్సింహులు తదితరులున్నారు.



సాయం అందజేస్తున్న శ్రీధర్‌రావు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

చిల్పూరు, నవంబర్ 3 : మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన జీడి తిరుమల కొమురమ్మ అనారోగ్యంతో శుక్రవారం ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ చైర్మన్ పీ శ్రీధర్‌రావు, గ్రామానికి చెందిన నాయకులతో కలిసి రూ.10 వేలు బాధిత కుటుంబ సభ్యులకు సాయంగా అందజేశారు. బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, దేవస్థాన డైరెక్టర్ సంపత్‌రాజ్, మాజీ ఉప సర్పంచ్ బీ చేరాలు, బీఆర్‌ఎస్ నాయకులు ఆనందం, చొక్క య్య, యాదగిరి, తిరుమలాసంపత్‌పాల్గొన్నారు.

## కడియం శ్రీహరికే మద్దతు ..

చిల్పూరు, నవబంర్ 3 : ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి మారుపల్లిగూడెం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండలోని ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని గురువారం కనకదుర్గాకాలనీలోని ఆయన నివాసంలో చిల్పూరు ఆలయ చైర్మన్ పీ శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో మారుపల్లిగూడెం నాయకులు.. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించడంతో తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి. మద్దతిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూక్యా స్వామీనాయక్, నర్సయ్య, ఇద్దమయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.